


నిష్పక్షపాత నిర్భయ నిజమైన వార్తల సమాహారం

22nd ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 02-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 32 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888








# పాలన లేక పడకేసిన చిత్రపురి?

## కష్టాల నిలయం.. సమస్యల వలయం! పట్టింపు లేని నాయక గణం!



- చింతలు తీర్చే వారు లేక చిందర వందరగా మారిన చిత్రపురి.
- గుక్కెడు నీటికి దిక్కు లేకుండా పోతున్న చిత్రపురి.
- నాయకుడు లేని చిత్రపురి పాలక వర్గం లేక విలవిల లాడుతోంది.
- ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నారు..సభ్యులు విలవిల లాడుతుంటే చోద్యం చూస్తున్నారు.
- స్పెషల్ ఆఫీసర్ ను అపాయింట్ చేసి వదిలేశారు!

**నీళ్ల సమస్య ఇన్నేళ్ళైనా తీరింది లేదు.**

- సాయం చేసే వారు లేకుండా చేశారు.
- 4 వేల కుటుంబాలు నీళ్లు లేక అల్లాడుతున్నారు.
- రాజకీయం చేయడానికైతే అందరూ వస్తారు.
- 100 బోర్లు వేసిన చుక్క నీటి జడలేదు.
- రిజిస్ట్రేషన్లు ఎప్పుడో ఆగిపోయాయి!
- పెండింగ్ కన్స్ట్రక్షన్ వర్క్ అటకెక్కింది!
- చేసిన పనికి డబ్బులు రాక కాంట్రాక్టర్లు పనిని ఆపడం జరిగింది.
- కమిటీ లేక జవాబుదారీతనం అక్కడ లేనే లేకుండా పోయింది
- కమిటీ లేక వసూలు ఎక్కడికక్కడ ఆగిపోయింది.
- సభ్యులు డబ్బులు చెల్లించే అవకాశం లేకుండా పోయింది.
- కమిటీ రద్దయినప్పటి నుంచి ఆరు నెలల సమయంలో జరిగిన లాస్ ఎవరు భర్తీ చేస్తారు.
- నాయకులు చేస్తున్న అన్యాయానికి సభ్యులు ఇబ్బంది పడాలా!
- సభ్యులపై అదనంగా భారం పడకుండా ఉండదా!
- ఇప్పటికే కోలుకోలేని ఆర్థిక సమస్యలతో చిత్రపురి అల్లాడిపోతోంది!

## ▸▸చిత్రపురికి సహాయం చేసిన “చదలవాడ”కే టోపీ పెట్టేశారు.

## ▸▸అన్నం పెట్టిన పాపానికి చెదలవాడకి సున్నం పెట్టిన చిత్రపురి.

## ▸▸కాపాడిన పాపానికి చదలవాడ శ్రీనివాస్ రావుకు అప్పులు ఎగ్గొడుతున్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

చిత్రపురిని అనాధను చేస్తున్నారు. సమస్యల నియలంగా మార్చుతున్నారు. కష్టాల కడలిని చేసి వదిలిపెడుతున్నారు. పట్టించుకునే దిక్కులేకుండా చేస్తున్నారు. పట్టింపు లేని వారంతా పెత్తనం కోసం ఆరాటపడుతుంటారు. పరిష్కారానికి మాత్రం ఆమడ దూరంలో వుంటారు. రాజకీయాలు చేస్తారు. వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తారు.కాని కార్మికులు కష్టాలు ఎదుర్కొంటుంటే చూసే వారు వుండరు. అడిగేవారుండరు. అసలు చిత్రపురిని ఆదుకుందామన్న ఆలోచనే చేయరు. కాని పైకి మాత్రం గొప్పలు చెప్పుకోవడానికి, పెత్తనం చేయడానికి మాత్రం పెద్దలంతా ఏకమౌతారు. సమస్యలు పట్టించుకునేవారి మీద పగసాదిస్తారు. కార్మికుల ఉసురు పోసుకుంటున్నారు. చిత్రపురిలో ఆగిన నిర్మాణాలను పట్టించుకునే దిక్కులేకుండా చేశారు. పాలక వర్గం లేకుండా చేశారు. పని చేసేవారిని దూరం పెట్టారు. ఆరు నెలలుగా ఎన్నికలు లేకుండా చూస్తున్నారు. కార్మికులు అష్టకష్టాలు పడుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారు. పెద్దలకు అన్ని సౌకర్యాలున్నాయి. సినీ రంగాన్ని నమ్ముకొని ఆకాశమంత ఎత్తులో కట్టడాలను చూసి కార్మికులు స్వర్గమనుకొని వచ్చారు. చిత్రపురి పెద్దలు మాత్రం కార్మికులకు నరకం చూపిస్తున్నారు. రాని వాళ్లు ఇండ్లు రాలేదని ఏడుస్తున్నారు. వచ్చిన వారు వుండేలేక, వెళ్లలేక నరకం చూస్తున్నారు. కారణం పాలన పడకేసింది. పాలించేవారు లేక చిత్రపురి సమస్యల పురిగా మారిపోయింది. కష్టాల నియలయంగా మారిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకున్నది. చిత్రపురి చింతలు తీర్చే నాయకుడు లేక చిందరవందరగా మారిపోయింది. సుమారు 4వేల కుటుంబాలు నివాసం వుండే చిత్రపురిలో కనీసం మంచీనీళ్లు లేవంటే ఎవరైనా నమ్ముతారా? బైట ప్రపంచానికి అందమైన ఊహాలోకంలా కనిపించే చిత్రపురిలో గుక్కెడు నీరు దొరకదని తెలిస్తే నమ్మశక్యంగా వుంటుందా? కాని అది నిజం. ఎండాకాలమొస్తే ఎడారిలో లేనంత నీటి కష్టం వస్తుందంటే ఎవరైనా నమ్ముతారా? ఇదీ చిత్రపురిలో వాస్తవ పరిస్థితి. కాని పట్టించుకునేందుకు ఏ సినీ పెద్ద రాడు. అండగా వుండేందుకు ఎవరూ లేరు. అటో, ఇటో పాలక వర్గం వున్నా, ఏదో కొంత ఊరట కనిపించేది.చిత్రపురి సొసైటీ తరుపున ఏదో కార్యక్రమం నిర్వహించే పరిస్థితి వుండేది. కాని గత పాలక వర్గం గడువు ముసిగింది. ఆరు నెలలు దాటుతోంది. అయినా పెద్దలు సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలన్న సోయి లేదు. సినీ పెద్దలు తలుచుకుంటే ఒక్క క్షణం పని. కాని సంవత్సరాలు గడుపుతున్నారు. కార్మికుల కష్టం తీర్చడం సినీ పెద్దలకు పెద్ద సమస్య కాదు. సినీ పెద్దలు నలుగురు తల్చుకుంటే చాలు.అయినా ఎవరూ ముందు కు రారు. చిత్రపురిలో కూడా ఆ సినీ పెద్దలకు వుండాల్సిన చోటు వండనే వుంది. వారికి కూడా ఆవాసాలు వున్నాయి. కనీసం వాటి గురించైనా ఆలోచించే తీరిక పెద్దలకు లేకుండాపోయింది. చిత్రపురి ప్రాంతంలో భూగర్భజలాలు పాతాళంలో కూడా కనిపించడం లేదు. ఇప్పటికే వంద బోర్లు వేశారు. కాని వాటి నుంచి వచ్చే నీరు ఏ మూలకు సరిపోవడం లేదు. ఎండాకాలం వచ్చిందంటే చాలు ఏ ఒక్క బోరు నుంచి చుక్క నీరు రాదు. ఇది సినీ పెద్దలందరికీ తెలుసు. అయినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లరు. కార్మికుల కష్టం పట్టించుకోరు. సినీ పెద్దలు తమగా మాట సాయం చేస్తే చాలు. ప్రభుత్వ పెద్దలతో చెప్పి నీటి సౌకర్యం కల్పించడం పెద్ద పని కాదు. అయినా వాళ్లేవరు ముందుకు రావడం లేదు. దశాబ్దాలుగా కార్మికులు నీటికట అనుభవిస్తూనే వున్నారు. మంచినీటి గోస ఎదుర్కొంటున్నారు. ఇదిలా వుంటే చిత్రపురి అప్పు కొండలా పేరుకుపోయింది. దానిని తీర్చడానికి కూడా సొసైటీలో రూపాయి లేదు. కార్మికుల కష్టం చూడలేక గతంలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే సినీ నిర్మాత చదలవాడ ముందుకొచ్చి బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చారు. చిత్ర నిర్మాణానికి అవసరమైన సొమ్ము కోసం బ్యాంకుకు గ్యారెంటీ పడ్డారు. పైగా తన సొంత నిధులు కోట్లలో ఇచ్చారు. అటు బ్యాంకులకు రూపాయి కట్టిందిలేదు. ఇటు చదలవాడకు రూపాయి తిరిగి ఇచ్చింది లేదు. కనీసం చదలవాడ ఇచ్చిన సొమ్మలో సగం బాకీ తీర్చినా, ఆయన మళ్లీ ఏ సాయం చేయడానికైనా ముందుకొచ్చేవారు. ముందుకు వచ్చిన వారికి సున్నం పెడితే మళ్లీ ఎవరు ముందుకొస్తారు! ఎందుకు ముందుకొస్తారు!! చిత్రపురి సభ్యుల సమస్యలు తెలుసుకునేవారు లేకుండాపోయారు. తీర్చేవారు అసలే లేకుండాపోయారు. చిత్రపురిని కష్టాల్లోకి నెట్టేస్తున్నారు. అసలు చిత్రపురికి ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నవారు ఎవరు?

ఈ ప్రశ్నకు అందరికీ సమాదానం తెలుసు. కాని ఎవరూ ముందుకు వచ్చి ప్రశ్నించరు. ప్రశ్నిస్తే వాళ్లు శత్రువులౌతారు. ఇలా చిత్రపురిని చేతుల్లో పెట్టుకొని కొంత మంది ఆడిస్తున్నారు. సభ్యులను అల్లాడిస్తున్నారు. వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. చిత్రపురి సొసైటీ పాలక మండలి గడువు ముగిసిన తర్వాత ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్‌ను అప్పాయింట్ చేసింది. కాని లాభం ఏముంది?ఆ అదికారి సమస్యలు తీర్చే శక్తి వుండదు. ప్రభుత్వానికి తెలియకుండా ఏ పని చేయలేరు.సభ్యులు కోరుతున్నా, ఉద్యోగిగా ఆయనకు కొన్ని పరిమితులుంటాయి. వాటిని దాటి ఆ స్పెషల్ ఆఫీసర్ ముందుకు వెళ్లలేరు. తేనె తుట్టెను కదిలించేందుకు ఏ అదికారి ఇష్టపడురు. తర్వాత ప్రతి సంధర్భంలోనూ సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన అవసరాన్ని తెచ్చుకోలేరు. అదే పాలక మండలి వుంటే సొసైటీ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చే అవకాశం వుంటుంది. సర్వసభ్య సమావేశాలలో కీలక నిర్ణయాలు తీసుకునే వీలుం టుంది. కాని పాలక మండలి లేదు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు. సభ్యుల సమస్యలు తీరవు. చిత్రపురికి సాయం చేసిన చదలవాడకు ఇప్పటికే టోపీ పెట్టేశారు. రాజకీయం చేయడానికో, పెత్తనం చేయడానికో అందరూ వస్తారు. కాని సమస్యల పరిష్కారం కోసం ఎవరూ ముందుకు రారు. చిత్రపురిలో రిజిస్ట్రేషన్లు ఎప్పుడో ఆగిపోయాయి. కొనుగోళ్లు ఆగిపోయాయి. నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు తయారయ్యాయి. నిధులు లేక కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. చేసిన నిర్మాణాలకు రూపాయి రావడం లేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఎంత కాలం తమ చేతుల్లో నుంచి నిర్మాణ వ్యయం భరిస్తామని అంటున్నారు. తెచ్చిన అప్పులకు తాము వడ్డీలకు వడ్డీలు చెల్లిస్తున్నామని అంటున్నారు. చిత్రపురి నిర్మాణాలకు చెందిన డబ్బులు ఎప్పుడొస్తాయో అర్ధం కాక తలలు పట్టుకుంటున్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక కాంట్రాక్టర్లు కూడా ఎక్కడో తలదాచుకునే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలక మండలి లేక, జవాబు దారీ తనం లేక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. సభ్యులనుంచి వసూలు చేయాల్సిన సొమ్ములు కూడా రాకుండాపోయాయి. సభ్యులు చెల్లించాల్సిన సొమ్ము ఎక్కడ చెల్లించాలో అర్ధం కావడం లేదంటున్నారు. వెంటనే ఎన్నికలు జరిపిస్తే, మళ్లీ కొత్త పాలక మండలి వస్తే చిత్రపురి సమస్యలు తీరవు. నాయకులు చేస్తున్న అన్యాయానికి సభ్యులు సమస్యల్లో చిక్కుకుంటున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో వసూలు కాని, చేయకపోవడం వల్ల సభ్యులపై భవిష్యత్తులో అదనపు బారం పడేలా కూడా వుంది. ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్న చిత్రపురిని మరింత కష్టాల్లోకి నెట్టేయడమే అవుతుంది. అందువల్ల పెద్దలంతా ఒక ఆలోచనకు వచ్చి ,వెంటనే పాలక మండలికి ఎన్నికలు నిర్వహిస్తే తప్ప శుభం కార్డు పడదు. చిత్రపురిలో నెలకొన్న సమస్యలు తీరవు.

**•కొట్టుమిట్టాడుతున్న చిత్రపురి ని ఇంకా ఆర్థిక ఊబిలోకి తీసుకు వెళ్తున్న ఆ కొందరు సభ్యులు ఎవరు?**

**•ఎన్నికలు ఆపడం ఎవరికి లాభం! సభ్యుల జీవితాలు అగమ్య గోచరం!**



నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక



శనివారం 2-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 32 రూ॥ 6.00



22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 02-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 32 రూ॥ 6.00




## భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

- 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు
- హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్భందించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ.3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

## నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం



- నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
- దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
- డ్రగ్స్ నియంతరణకు మరింత కఠన చర్యలు

### డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.



## గ్యాస్ ధరల పెంపు సామాన్యుడిపై భారం

- ఏకంగా రూ.993లకు పెంచడం దుర్మార్గం
- కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, నేటిధాత్రి:

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలంగాణ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై మంత్రి ఫైర్ అయ్యారు. గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం మోపారంటూ ఆగ్రహించారు. 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరను రూ.993లకు అంటే సుమారు వెయ్యి రూపాయలకు పెంచడం దుర్మార్గమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒక్కసారిగా 30 నుంచి 35 శాతం పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లతో సహా చిన్నచిన్న వీధి వ్యాపారులపైనా తీవ్ర ప్రభావం పడనుందని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసి 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడిందని మంత్రి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా, కమర్షియల్ గ్యాస్ ధరను పెంచుతూ మోదీ సర్కార్ ఈరోజు ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో 19 కేజీల సిలిండర్ ధర రూ.3071.50కి చేరింది. కేంద్రం నిర్ణయంపై దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ ప్రభుత్వం యథావిధిగా ధరలు పెంచేసిందని ఆగ్రహిస్తున్నాయి. సామాన్యుడి నడ్డి విరిచేలా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

## ఉపాధి కూలీలతో కలసి పనిచేసిన సీతక్క



ములుగు, నేటిధాత్రి:

మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవపూర్‌లో ఉపాధి హామీ పనుల్లో పలుగు పట్టి కార్మికులతో కలిసి మంత్రి సీతక్క పనులు చేశారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని ఉదయం 10 గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు తిరిగి వెళ్లాలని కూలీలకు మంత్రి సీతక్క సూచించారు.

## స్కామ్ రోడ్ల టెండర్లలో గోల్‌మాల్



- ఎక్సెస్ టెండర్లతో దోచుకునే ప్లాన్
- టెండర్లను వెంటన రద్దు చేయాలన్న హరీశ్
- రేవంత్ రాకతో మళ్లీ మంచినీటి కష్టాలు అంటూ ట్వీట్

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు టెండర్లపై బీఆర్ఎస్ నేత మాజీ, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల వేళ తాను ప్రస్తావించిన హ్యామ్ రోడ్ల స్కామ్ ఇప్పుడు నిజమైందని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల్లో 22 నుంచి 25 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు వచ్చాయని ఆరోపించారు. ఆర్ అండ్ బీ శాఖలో రూ.11 వేల కోట్ల టెండర్లకు దాదాపు రూ.15 వేల కోట్ల వరకు వ్యయం పెరిగిందని, పంచాయతీ రాజ్ శాఖలో రూ.6 వేల కోట్ల టెండర్లు రూ.8 వేల కోట్లకు చేరుతున్నాయని విమర్శించారు. ఈ రెండు శాఖల్లో కలిపి వేల కోట్ల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై పడుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. జాతీయ రహదారుల టెండర్లు తగ్గింపుతో జరిగితే.. రాష్ట్ర రహదారుల టెండర్లు మాత్రం ఎక్సెస్‌కు వెళ్తున్నాయని మండిపడ్డారు. టెండర్లలో 40 శాతం రాష్ట్ర ఖజానా నుంచి వెళ్తే మిగిలిన 60 శాతం కాంట్రాక్టర్లు బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చు కుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రుణాలను 15 సంవత్సరాల పాటు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అయితే, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం సావరిన్ గ్యారెంటీ ఇస్తోందని, దీని భారం చివరకు ప్రజలపైనే పడుతుందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 5 శాతం కంటే ఎక్కువ ఎక్సెస్ టెండర్లు లేవని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖలో 34 ప్యాకేజీలు, పంచాయతీ రాజ్‌లో 17 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారని.. ఒకే కంపెనీకి 15 టెండర్లు దక్కబోతున్నాయని ఆరోపించారు. ఇక మొబిలైజేషన్ అడ్వాన్స్ అంశంపైనా ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల సమయంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎలా సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి మళ్లీ పిలవాలని, అలాగే మొబిలైజేషన్ అడ్వాన్స్‌లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు రిటైర్ అయిన అధికారులకు ఎక్స్‌టెన్షన్‌లు ఇచ్చి తప్పుడు పనులు చేయిస్తున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. దీనిపై పారదర్శకత అవసరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్టంలో తాగునీటి కష్టాలను రేవంత్ రెడ్డి తిరిగి తెచ్చారని హరీశ్‌రావు ఆరోపించారు. మార్పు రావాలంటూ ప్రజలను మోసం చేసి నీటి కష్టాలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ప్రజలపై ప్రేమ లేదని ట్విటర్ వేదికలో విమర్శించారు. పల్లె నుంచి పట్నం దాకా తాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పథకాలు ఉన్నాయి. ఫలితం లేదు. పైపులు ఉన్నాయి నీళ్లు రావుని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేసి తాగు నీరు సరఫరా చేశారని గుర్తు చేశారు. రేవంత్ కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ఎక్కడ చూసినా మళ్లీ ట్యాంకర్లు, బిందెలు, డ్రమ్ములు దర్శనం ఇస్తున్నాయని వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్‌పై కోపంతో నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. నోటి నుండి అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, మిషన్ భగీరథ పైపుల్లో నీళ్లు పారించాలని, ప్రజల కన్నీటి బాధలు తీర్చాలని డిమాండ్ చేశారు.

## పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

### పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు



హైదరాబాద్, నేటిధాత్రి:

ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం



- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది
- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బీఆర్ఎస అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే
- మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సఫాయిాల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లల్లో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ‘ తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు



సిరిసిల్ల, నేటిధాత్రి:
సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సిఐటియు, బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకల్లో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రంగంలో మనిషి జీవనం సాఫీగా సాగేందుకు కార్మికుల శ్రమే పునాది అని అన్నారు. శ్రమను పెట్టుబడిగా పెట్టి పనిచేసే ప్రతి కార్మికుడిని గౌరవించాల్సిన అవసరం ఉందని, కార్మికులు లేకపోతే సమాజం స్తంభించిపోతుందని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముందుండి పనిచేస్తున్నారని, వారి సేవలు అమూల్యమని కొనియాడారు. తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి సమాజానికి సేవ చేస్తున్న శ్రమజీవుల కృషి మరువలేనిదని తెలిపారు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కార్మిక సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారని, ముఖ్యంగా సిరిసిల్లలో బతుకమ్మ చీరలు వంటి వస్త్ర తయారీ ఆర్డర్ల ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు సబ్సిడీలు అందించి కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తుచేశారు.
అనంతరం కార్మికులతో కలిసి నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్, అడిచర్ల రూపా సాయి, బత్తుల రమేష్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, రిక్కమల్లె సంపత్, బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోరండ్ల రమేష్, సిఐటియు పవర్లూమ్స్ రాష్ట్ర అధ్యక్షుడు మూసం రమేష్, జిల్లా కార్యదర్శి కోడం రమణ, మున్సిపల్ పారిశుధ్య కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కాసర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే పారిశుధ్య, భవన నిర్మాణ, పవర్లూమ్ తదితర రంగాలకు చెందిన కార్మికులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

-రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



సిరిసిల్ల , నేటిధాత్రి:
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (మే 1వ తేది నుండి 31 తేదీ వరకు)రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్ధదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## రేపు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు

●నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

●ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

సిరిసిల్ల , నేటిధాత్రి:
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.
ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు.
మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు,
సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దీన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి

## అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి కృషి

●ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

●మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలు

●హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే

●కార్మికులకు కార్మిక శాఖ మంత్రి వివేక్ ఫోన్ ద్వారా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు





సిరిసిల్ల, నేటిధాత్రి:
అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.
మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.
ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు
కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపుదిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు
వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి.. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు.
కార్మిక శాఖ ఆద్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు.
ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొనే కోర్సులు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

### అందరికీ గౌరవం ఇవ్వాలి

మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.
కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికులకు కనీస వసతులు కల్పిస్తుందని వివరించారు. భవన నిర్మాణ కార్మికులు
కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆ శాఖ ద్వారా అందించే పథకాలు, లబ్ధి పొందాలని సూచించారు. అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కార్మికులకు బీమా చేయిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల వారికి కూడా ప్రభుత్వం బీమా అందిస్తుందని వివరించారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా యువత, విద్యార్థులకు శిక్షణ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వెల్లడించారు. శిక్షణకు యువత తప్పకుండా హాజరు కావాలని
సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.
ఉత్తమ ప్రతిభ చూపిన పలు సంస్థలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంక్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.
కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ కవిత, సర్పంచులు సాగర్, రచన తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలులో జాప్యంపై మాజీ ఆలేరు ఎమ్మెల్యే రెడ్డి ఆగ్రహం





యాదాద్రి నేటిధాత్రి:
ముల్కలపల్లిలో రైతుల పక్షాన ధర్నాలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.
యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనకపోవడంపై ఆమె మండిపడ్డారు.గురువారం ముల్కలపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతుల గోడును విన్నారు. అనంతరం రైతుల పక్షాన ముల్కలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుగడుగునా వంచిస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో పది రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కనీస ఐకేపీ కేంద్రాల్లో నేటికీ గన్నీ బ్యాగులు (గునె సంచులు), కాంటాలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు.
ఈరోజు శాంతియుతంగా నిరసన తెలిపామని, రేపటిలోగా కొనుగోళ్లు ప్రారంభించకపోతే వేలాదిమంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు రైతుల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆమె మండిపడ్డారు.
రైతును రాజు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు రైతులను రోడ్డు పాలు చేస్తోందని, రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

## హాజరైన డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ



సిరిసిల్ల, నేటిధాత్రి:
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతకింది బానయ్య యూనియన్ జెండా ఎగరవేసారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి కార్మిక పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందున్నదని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మెకు త్వరితగదన ముగింపు పలికేల చర్యలు చేపట్టి, వారి న్యాయమైన కోరికలను తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. గత ప్రభుత్వాలు రోజుల తరబడి కార్మికులు నిరసనలు తెలిపినా చలించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం సమస్య జటిలం కాకముందే సానుకూల నిర్ణయం తీసుకున్నదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల కోరికలను తీర్చడంలో కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఆర్టీసీ కార్మిక సంఘం అధ్యక్షులు చింతకింది బానయ్య, నాయకులు చొప్పదండి ప్రకాష్, సూర దేవరాజు, బొప్ప దేవయ్య, రెడ్డిమల్ల భాను, రాజు, సాగర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులు కాపాడలేని ప్రభుత్వాలు

వనపర్తి, నేటిధాత్రి:
.వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో మేడే ఉత్సవాల సందర్భంగా వనపర్తి జిల్లా బీ ఆర్ ఎస్ అద్యరములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అదేశముతో ఘనశీగా నిర్వహించామని మీడియా ఇంచార్జీ నంది మల్ల అశోక్ మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఒక ప్రకటన లో తెలిపారు
సందర్భంగా కార్మికు ల నేత విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు రాజీవ్ చౌక్ లో కార్మిక జెండా ఎగురవేసి కార్మిక సంఘాల అధ్యక్ష,కార్యదర్శులను సన్మానించామని వారు తెలిపారు
జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ,ఉంగ్లం. తిరుమల్, పెద్దముక్కుల.రవి
రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక మంత్రి లేకపోవడం పై గట్టు యాదవ్ వాకిటి శ్రీదర్ విమర్శించారు
వనపర్తి లో హమాలీ,ఆటో యూనియన్,తోపుడు బండ్ల సంఘాలు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కార్మిక భవనాలు నిర్మించడం కార్మికు ల సమస్యలలో అండగా ఉన్నారని వారు తెలిపా రు ఈ కార్యక్రమములో గులాం ఖాదర్ ఖాన్,నీలస్వామి,నందిమల్ల రమేష్, మహేశ్వర్ రెడ్డి,సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము,ఇమ్రాన్, హారీఫ్,అస్లాం, స్టార్.రహీమ్,జె.శ్రీనివాసులు, సూర్యవంశం.సత్యం,కుమ్మని కుమార్,ముద్దుసార్,కరుణాకర్,రామకృష్ణ,తాత రాములు, నాగ శేషీ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకు పోరాటం చేయాలి : బొట్ల చక్రపాణి





పరకాల,నేటిధాత్రి:
అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలో కార్మిక సంఘాలు భారీ ప్రదర్శన నిర్వహించాయి.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని,మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.పట్టణంలో ఎర్రజెండాలతో కార్మికుల సందడి నెలకొంది.బజారు హమాలీ,ట్రాన్స్పోర్ట్, దిగుమతి,ఎఫ్సిఐ,మార్కెట్ హమాలీ యూనియన్లతో పాటు బిల్డింగ్ వర్కర్స్, మున్సిపల్,ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ సీఐటీయూ,సిపిఎం జెండాలను ఆవిష్కరించారు.మాదారం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ "ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో పట్టణం మారుమోగింది.ఈ సందర్భంగా బొట్ల చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు.దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లుగా మార్చడం కార్మిక వర్గానికి నష్టం కలిగించేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ద్వారా కార్మిక హక్కులు దెబ్బతింటున్నాయని ఆరోపించారు.ఎనిమిది గంటల పని దినానికి బదులుగా పని గంటలను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని,కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణ వంటి అంశాల్లో కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్,బొచ్చు ఈశ్వర్, సీఐటీయూ మండల నాయకులు బొచ్చు ఆదాం, మడికొండ ప్రమోద్,భయ్యా కృష్ణంరాజు,రమేష్,మోహన్, సాంబయ్య,సారయ్య,కమల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు
- వల్లబ్‌నగర్‌లో శివ లింగ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం
- శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో 5 రోజులుగా మహోత్సవాలు



నర్సంపేట, నేటిధాత్రి:
నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వల్లబ్‌నగర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గత 5 రోజులుగా పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన శివలింగ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
వల్లబ్‌నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత 5 రోజులుగా శ్రీశ్రీశ్రీ మహాదేవ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం, పరిహార దేవత, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు తాంత్రిక పూజారి, బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ ప్రదీప్ గురుస్వామి మంత్రోచ్చారణలతో జరుగుతున్నాయి. గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే హాజరై శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,



అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. అనంతరం వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. ఎమ్మెల్యేకు వేద పండితులు, గ్రామ కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- పొలాలు, ఇళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గీసుగొండ పోలీసుల సూచనలు
- గీసుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్



గీసుగొండ,నేటిధాత్రి:
ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో వ్యవసాయ పొలాలు, నివాస గృహాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గీసుగొండ సీఐ సి.విశ్వేశ్వర్ తెలిపారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకటన విడుదల చేశారు. పొలాల్లో ఎండిపోయిన గడ్డి, చెత్తను కాల్చొద్దని, పంట అవశేషాలను నియంత్రణ లేకుండా దహనం చేయరాదని సూచించారు. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద జాగ్రత్తగా పనులు చేయాలని, సిగరెట్లు, బీడీల అవశేషాలను నిర్లక్ష్యంగా పడేయవద్దన్నారు. పొలాల్లో నీటి సదుపాయం, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లలో గ్యాస్ సిలిండర్ లీకేజీని తరచూ తనిఖీ చేయాలని, పాడైన విద్యుత్ వైర్లను వెంటనే మార్చాలని, అధిక లోడ్‌తో పరికరాలు వాడొద్దని సూచించారు. పిల్లలు మాచిస్, లైటర్లు వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి వద్ద నీటి బకెట్లు, అగ్ని నియంత్రణ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎండలో వాహనాల్లో పెట్రోల్, కెమికల్స్ వంటి దహనశీల పదార్థాలు ఉంచొద్దని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే ఫైర్ సర్వీస్ 101 లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, గ్రామ స్థాయిలో ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ప్రజల భద్రత కోసమే ఈ సూచనలు జారీ చేసినట్లు సీఐ విశ్వేశ్వర్ పేర్కొన్నారు.



# దత్తతపై అవగాహన సదస్సు

## చట్టబద్ధ మార్గంలోనే దత్తత తీసుకోవాలి: కలెక్టర్ సత్య శారద

నర్సంపేట,నేటిధాత్రి:
చైల్డ్ సేఫ్టీ వీక్‌లో భాగంగా నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో దత్తత, ఫాస్టర్ కేర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాట్లాడారు. చట్ట విరుద్ధ దత్తతలు, బాలల అమ్మకం వంటి ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎవరైనా గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. దత్తతను తప్పనిసరిగా చట్టబద్ధ మార్గంలోనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓ



విజయలక్ష్మి, డీఎంహెచ్‌ఓ సాంబాశివరావు, డీడబ్ల్యూఓ రాజమణి, ఆర్‌డీఓ ఉమారాణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీసీపీఓ ఉమా, ఏహెచ్‌టీయూ ఇన్స్పెక్టర్ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ టి సి. ఐటిఐ. కళాశాలలో కార్మిక దినోత్సవ వేడుకలు



తంగళ్ళపల్లి, నేటిధాత్రి
తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో. ఏ టి సి. ఐటిఐ. కళాశాలలో మే.డే కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రభుత్వ విప్. వేములవాడ శాసనసభ్యులు. ఆది శ్రీనివాస్. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కరీమా అగ్రవాల్. హాజరైన ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ అధికారులు పాల్గొని. మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ.. మండలంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ , ఐటిఐ కళాశాల వారు ఏర్పాటు చేసిన. మే.డే. కార్యక్రమంలో పాల్గొని. ప్రపంచ కార్మికుల పోరాటపటిములతో జరిగిన సందర్భంగా గుర్తు చేస్తూ ప్రపంచ మే.డే .కార్మిక వేడుకలలో పాల్గొని అందరికీ మే. డే .కార్మిక. దినోత్సవ. శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. ప్రభుత్వ అధికారులు ఐటిఐ. ఏ టి సి. కళాశాల వారు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగి.తే.సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి. పోలీస్ సిబ్బంది ప్రజలు. కార్మికులు.తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్న దినోత్సవం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి.



చిట్యాల, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ( మే డే)లి సందర్భంగా తాపి మేస్త్రీల సంఘం , కార్మికులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి గారు హాజరై వారు మాట్లాడుతూ ఈ సమాజంలో శ్రమజీవుల కష్టానికి గుర్తింపుగా కార్మికులు తమ హక్కులను పోరాడి సాధించుకొని ప్రపంచానికే స్ఫూర్తిని కలిగించిన ఈ రోజ(మే డే) సందర్భంగా కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో నైన్ పాక గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ గారు, కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

# సారంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయానికి బోరు మంజూరు



తంగళ్ళపల్లి నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో. హనుమాన్ దేవాలయానికి బోరు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. సారంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం.కు. మీరు అందే విధంగా కృషిచేసి బోరు బావిని మంజూరు చేయాలని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి. విన్నవించగా అడిగిన వెంటనే సారం పల్లి హనుమాన్ దేవాలయానికి పార్టీ చిరకాల కోరికను. వెంటనే బోరు మంజూరు చేయడం జరిగిందని. ఈరోజు గ్రామం తరపున హనుమాన్. దీక్ష.పరుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కి. సారంపల్లి గ్రామం తరపున బిజెపి నాయకుల తరపున అనుమానం దీక్ష పరులతరపున బండి సంజయ్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బోరు మంజూరు కోసం సహకరించిన. రాజన్న సిరిసిల్ల.జిల్లా బిజెపి. అధ్యక్షులు .రెడ్డబోయిన గోపి. మండల అధ్యక్షులు శ్రీధర్ రావుకి. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. అంకిరెడ్డిపల్లి సర్పంచ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు. రాగుల రాజిరెడ్డి. సారం పల్లి ఉపసర్పంచ్ వంశీ. వార్డు సభ్యులు రాధా వినయ్. జిల్లా కౌన్సిల్.మేఃబర్. కోల ఆంజనేయులు. బరిగేల.రాజు. పాలకుర్తి ప్రణయ్. అంబటి శేఖర్. సిరిసిల్ల మహేష్. గుండి దశరథం. దాసరి రాజమల్లు. తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం



తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం జరిగింది. ఇట్టి గృహప్రవేశానికి తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజ్యం రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో ముందు ఉంచే దిశగా అనేక సంక్షేమ పథకాలు స్థాపించి అందులో భాగంగా ఇందిరమ్మ గృహ పథకం తీసుకువచ్చి రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఇల్లు కట్టుకునే విధంగా వాళ్ళ చిరకాల కోరిక నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చి వారికి ఇండ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తూ వారు సొంత ఇల్లు కట్టుకోవడానికి అనేక సదుపాయాలు కల్పిస్తూ. గృహ నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్సహిస్తూ. రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలు ఉండకూడదని ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని. ఎందుకు రాష్ట్రంలోని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా. ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకొని. అందరూ నిరుపేదలైన అర్హులైన లబ్ధిదారులు ఇంట్లో నిర్మించుకోవాలని ఇట్టి మహత్తర అవకాశాన్ని. వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల భూపతి. తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి. ఎగుర్ల ప్రశాంత్ పొన్నాల పరశురాం.మీరాల శ్రీనివాస్. శ్రీకాంత్ గౌడ్. వార్డు మెంబర్ .హనుమాన్లు. బండి పరిసరాలు. కొత్త రవి గృహ లబ్ధిదారులు వారికుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టీ.యూ. సీ.ఐ 140వ మేడే వర్ధిల్లాలి



కల్వకుర్తి/ నేటిధాత్రి :
కల్వకుర్తి పట్టణంలోని కార్మిక సంఘశీ ఆధ్వర్యంలో దురాక్రమణ యుద్ధం భారాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ రదుకై ఉద్యమిద్దాం 8గంటల పని దినం అమలు చేయాలని పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలిని పెట్టుబడి దారుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే. 1886సం.లో మే1న శ్రామిక వర్గ. కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని నిర్ణయించాయి . 4లేబర్ కోడ్ లను వ్యతిరేకిదాం ఉపాధి హామీ పథకంలో తెచ్చిన వికసిల్ జీ-రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని . 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరణ కోవాలి కనీసం వేతనం రూ 26000 కార్మిక కనీసం 10000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల రైస్ మిల్లు కార్మిమిక సంఘం కల్వకుర్తి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టీ యు సి ఐ .ఎ.ఆంజనేయులు జెండా ఎగురవేసినారు. కార్మిక సంఘం అధ్యక్షుడు ఎ.సాయి బాబా ఉపాధ్యక్షులు మొగులాలు, కోశాధికారి మల్లేష్, మార్కెట్ చాట అధ్యక్షురాలు వేంకటమ్మ, బాలమణి,వేంకటయ్య,బాల్చంద్రి, శ్రీ శ్రీను,గాసిరాం,రుకునమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి మండలంలో మేడే కార్యక్రమాలు



తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సోమ నాగరాజు ఆధ్వర్యంలో .మే.డే. వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 140 వ. మే డే వేడుకలను తంగాలపల్లి మండలంలో సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా మేడే వేడుకలను నిర్వహిస్తూ. మే. ఒకటవ తారీకు 1886. వ. రోజున అమెరికాలోని. చికాగో నగరంలో 8 గంటల పని నినాదం కొరకు పోరాటం చేసిన కార్మిక నాయకులను. 8 మందిని ఉరితీసి. సమచేస్తున్న కార్మికులను తుపాకి తూటాలతో కాల్పులు జరపడంతో కార్మికులు. రక్తంతో తడిసిన .ఎగరవేసిన జెండా ఎర్ర.జెండాని నేటితో. 140.మే .డే కార్యక్రమాలు జరుపు.కుంటుందని. ప్రపంచ కార్మికులారా. ఏకంకండి. అని పిలుపునిచ్చిన. మహత్తర పోరాట. కార్మికుల.హక్కుల రోజు .మే. డే. అని. తెలుపుతూ. ఈరోజు.మే డే జరుపుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలో కార్మికుల సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి.మే.డే. కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సోమ నాగరాజు. బాచుపల్లి.శంకర్.. శ్రీనివాసు. శంకర్. నరసన్న. బోధన. విక్రమ్. నరేష్ కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే పోరాట దినంగా పాటించండి!

## మేడే సందర్భంగా భారీ ర్యాలీ



భూపాలపల్లి నేటిధాత్రి:
కేంద్రంలో మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుండి నేటి వరకు కార్మిక వ్యతిరేక విధానాలను నిరంతరం అమలు చేస్తోంది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వంద సంవత్సరాలుగా కార్మికులు సాధించిన అనేక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. మే డే సందర్భంగా కార్లర్స్ కాలనీ సీఐటీయూ జిల్లా ఆఫీసు నుండి గణేష్ చౌక్ పోలీస్ స్టేషన్ రోడ్డు జిఎం ఆఫీస్ మీదుగా కార్ల మార్క్స్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం ఆకుదార రమేష్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు హాజరై అనంతరం మాట్లాడుతూ
ప్రపంచ కార్మిక వర్గంతో పాటు భారత కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించిన 8 గంటల పని దినం, సమ్మె హక్కు, జీత భత్యాలు, సంక్షేమ పథకాలు వంటి హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లు వచ్చాయి.
1886 చికాగో కార్మికుల పోరాటం స్ఫూర్తితో మే డేను పోరాట దినంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా 2026 మే 1 నుండి 7 వరకు మే డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిటూ పిలుపునిస్తోంది.

### మే డే పోరాట దినంగా పాటించండి!

1886లో చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటంలో పలువురు నాయకులు ప్రాణత్యాగం చేశారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులు స్థాపించబడ్డాయి. వారు అన్నారు ఈ కార్యక్రమంలో
గుర్రం దేవేందర్,గడప శేఖర్, విజయలక్ష్మి, తోట రమేష్, కుమ్మరి శీను, గుగులోతు శ్రీకాంత్, మడికొండ స్వామి, కోకిల ఆనందు, సంపతు, సిహెచ్ రవికుమార్, మేకల మహేందర్, మునుకుంట రాజేందర్, కొండ లక్ష్మి, నక్క స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్సార్



భూపాలపల్లి, నేటిధాత్రి:
శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఐడీఓసి కార్యాలయంలోని జిల్లా కార్మిక శాఖ అధికారి వినోద ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని,వారి కృషి వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కార్మికుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్మికులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,వారి సేవలను గుర్తించి గౌరవించడం మనందరి కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆర్డీఓ హరికృష్ణ జిల్లా కార్మిక,ఉపాధి శాఖ అధికారి వినోద మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్స్, అప్పం కిషన్ బొడ్డు అశోకు కార్మిక సంఘాల జిల్లా నాయకులు కార్మికులు,తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఐసీ శాఖలో ఘనంగా మేడే వేడుకలు



నర్సంపేట, నేటిధాత్రి:
మేడే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎల్ఐసీ శాఖ కార్యాలయం వద్ద ఎల్ఐసీ ఏఓఐ నర్సంపేట శాఖ అధ్యక్షులు పొనుగోటి సుధాకర్ రావు జెండా ఆవిష్కరించారు. ఎల్ఐసి ఏఓఐ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కొత్తపల్లి రామ్ నర్సయ్య పాల్గొని ప్రసంగించారు. సీఐటీయూ నాయకులు, 10వ విభాగం కార్పొరేటరు హన్మకొండ శ్రీధర్, రైతు సంఘం నాయకులు కుమారస్వామి, మండల నాయకులు మొద్దు రమేష్, విభాగ నాయకులు సాంబరాతి శ్రీనివాస్, అనంతగిరి స్వామి, బూర రమేష్ ,శాఖ కార్యనిర్వాహక అధ్యక్షులు మర్ద గణేష్, శాఖ కార్యదర్శి ఎం.డీ. సుభానుద్దీన్, శాఖ కోశాధికారి కందికొండ రవికుమార్, ఏజెంట్ల సంఘం అధ్యక్షులు రాజబోయిన చంద్రమౌళి, ముఖ్య సలహాదారు నాంపల్లి కొమురయ్య, శాఖ ఉపాధ్యక్షులు ఎడ్డే రఘుపతి రావు, పురాణి రాంబాబు, నాంపల్లి రాంబాబు, ప్రచార కార్యదర్శి అల్లి రవి, కుసుంభ రఘుపతి, శాఖ నాయకులు కుసుమ దుర్గారావు, కుసుంభ బాబూరావు, బాదావత్ అమృ, ఎడ్డే బాబూరావు, కృష్ణమాచార్యులు, ఉద్యోగ సంఘం నాయకులు భిక్షపతి, రమేష్, మల్లేశం తదితరులు హాజరయ్యారు.

### 8 గంటల పనిదినాన్ని కాపాడుకోవాలని..

కార్మికులు రక్తం చిందించి సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని కాపాడుకోవాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించుకునేందుకు ఇంకా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని ఐసీఈయూ ఎల్ఐసీ ఉద్యోగుల సంస్థ కార్యదర్శి బెజ్జంకి బిక్షపతి అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఐసీఈయూ ఎల్ఐసీ ఉద్యోగుల సంస్థ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు జై రత్న ప్రణయ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ, కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగ నియామకాలను తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఎం. మల్లేశం, సంయుక్త కార్యదర్శి ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 141 వ మేడే కార్మిక దినోత్సవం వేడుకలు.

బెల్లంపల్లి, నేటిధాత్రి:
కార్మిక దినోత్సవాన్ని కామ్రేడ్ బొసెట్టి గంగారం లో విజ్ఞాన భవనంలో చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి పతాకావిష్కరణ చేశారు పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ ఈరోజు చికాగో అమరవీరులు 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని కోసం తమ ప్రాణలు త్యాగశీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని దీనికి తాము వ్యతిరేకం అన్నారు. కార్మికుల హక్కుల కొరకు తాము పోరాటం చేస్తామని, ప్రజల జీవన విధానం పై భారాన్ని మోపే పద్ధతులను మార్చుకోవాలని ప్రజలకు అన్యాయం చేస్తే సహించబోమని, భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం లో వివిధ వార్డుల్లో తమ కామ్రేడ్స్ మేడే పతాకా విష్కరణ గావించారు. భగత్ సింగ్ విగ్రహం దగ్గర నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, రైల్వే స్టేషన్ లో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, శాంతిఖనిలో గౌతూరి కిష్టయ్య , తొమ్మిదవ వార్డు రైల్వేస్టేషన్లో అక్కేపల్లి బాపు, 26



వార్డులో కాసిపేట స్వర్ణలత,పాత బస్టాండ్ లో బొల్లం తిలక్ అంబేద్కర్,అశోక్ నగర్ లో జూపాక కొమురయ్య ,సింగరేణి హాస్పిటల్ లో డి ఆర్ శ్రీధర్ ప్రతావిష్కరణ చేశారు. సింగరేణి హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, జి.సీ మాణిక్యం, కొంకుల రాజేష్ కాసిపేట కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ పట్టణ కార్యవర్గ సభ్యులు మంతెన రమేష్ , బియ్యాల ఉ పేందర్,బొంకూరి రాంచందర్, మహిళా సమఖ్య జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, నాయకులు స్వామి దాస్,రత్నం ఐలయ్య,రాజేందర్ ,మహేందర్ రెడ్డి, రాధాకృష్ ,అందుకుల రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో విహెచ్‌పీ క్షేత్ర వర్గ శిక్షణ శిబిరం ప్రారంభం




నర్సంపేట, నేటిధాత్రి:
విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర ఆధ్వర్యంలో తెలంగాణ, దక్షిణాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల కార్యకర్తల కోసం నిర్వహిస్తున్న పది రోజుల క్షేత్ర వర్గ శిక్షణ శిబిరం బిట్స్ కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, దేశభక్తి, ధార్మిక చైతన్యం, సాంస్కృతిక విలువలు, సేవాభావం కార్యకర్తల్లో పెంపొందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. పది రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవా దృక్పథంపై మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు.ముఖ్య అతిథులుగా హాజరైన బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్



రెడ్డి మాట్లాడుతూ, యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు అవసరమన్నారు. శిక్షార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని సమాజంలో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సత్యం, పరాయితం లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, చింతల వెంకన్న, నందాల చందర్ బాబు, శివరాములు, కేశిరెడ్డి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 200 మంది శిక్షార్థులు పాల్గొంటున్నారు.ప్రతిరోజు వ్యాయామాలు, యోగా, బౌద్ధికాలు, గోష్ఠులు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమాజ సేవకు సంబంధించిన ప్రాయోగిక శిక్షణలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# 22వ వార్డులో గృహప్రవేశ కార్యక్రమం

## –పేదోడి సొంతింటికళ నెరవేరుతుంది

పరకాల,నేటిధాత్రి
పట్టణంలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహానికి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాల మమత మహేందర్ దంపతులు నిర్మించుకున్న ఈ గృహంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక ప్రజలు,నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అల్లే దశరథం,వార్డు అధ్యక్షులు కేశబోయిన అజయ్ కుమార్ పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని వారు



పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# శ్రమశక్తి పురస్కారం

**శ్రమ శక్తి పురస్కారం అందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు ఆకుల రవి యాదవ్**



యాదగిరిగుట్ట నేటిధాత్రి:
ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మే డే నుపురస్కరించుకొని హైదరాబాద్ గాంధీభవన్లో ఐ ఎన్ టి యు సి ఆద్వర్యంలో యాదగిగుట్ట తాఫి కార్మిక యునియన్ అధ్యక్షులు ఆకుల రవి యాదవ్ కు శ్రమశక్తి పురస్కారం మరియు ప్రశంస ప్రతం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర చైర్మన్ ప్రకాష్ గౌడ్, హన్మంతరావు చేతుల మీదగా ఈ రోజు అందుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, యునియాన్ గౌరవ అధ్యక్షులు శెట్టి గోపాల్, ఉపాధ్యక్షులు పల్లెపాటి మాధవులు, ప్రధాన కార్యదర్శి కొనపాలక విఠల్, సహ కార్యదర్శి పబ్బాల చంద్రయ్య, కోశాదికారి దూశెట్టి గోపాల్, కార్యవర్గ సభ్యులు, జక్కుల చంద్రయ్య, మాటూరి సోమేష్, బండి అశోక్, శెట్టి వెంకటేష్, పేరబోయిన యాదగిరి, పిన్నం సీతయ్య, సుక్కల బిక్షపతి, గడ్డమీది వెంకటేష్, కొమ్మగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అధ్యక్షులు ఆకుల రవియాదవ్ మాట్లాడుతూ 2023 మే డే నాడు మొదటి అవార్డు, 2026 రెండ అవార్డు ఇలా రెండ్లుసార్లు శ్రమశక్తి పురస్కారానికి కృషి చేసిన రాష్ట మరియు జిల్లా నాయకులకు మా లక్ష్మీ నరసింహస్వామి తాఫి కార్మిక యునియాన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు.



# వనపర్తి లో వివాహ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ ఆదిత్య

వనపర్తి నేటిధాత్రి .
జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అచ్చితాపురం మాజీ సర్పంచ్ తిరుపతయ్య కూతురు సుష్మ వివాహ వేడుక లకు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వై స్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారుఈవేడుకలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్,వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు ద్వారపోగు విజయ్ బాబు అప్పాయిపల్లి మాజీ ఉప సర్పంచ్ డి ఆనందురావ్ అబ్దుల్లా కొండన్న,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు మాజి మున్సిపల్ కౌన్సిలర్ గంధం కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# చికాగో అమరుల త్యాగాలను పరిహాసం చేస్తున్న కేంద్రం: సిపిఐలి



వనపర్తి నేటిధాత్రి:
అమెరికా చికాగో లో కార్మిక అమరుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కేంద్ర ప్రభుత్వం పరిహాసం చేస్తోందని వారికి బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు కార్మికులకు వనపర్తి నియోజకవర్గ సి పి ఐ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు వనపర్తిలో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో 141 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు పార్టీ ఆఫీస్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్ టీచర్స్ కాలనీ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో విజయ రాములు కె తెపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ, చంద్రయ్య, పృథ్వి నాదం, ఎర్ర కురుమయ్య జెండాలను ఆవిష్కరిం చారు . సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సీనియర్ నేత కళావతమ్మ,సిపిఐ, ఏఐటీయూసీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డిహెచ్పిఎస్ నేతలు చంద్రయ్య పృథ్వి నాదం గోపాలకృష్ణ ఎర్రకుర్మయ్య శేఖర్ మహేష్ వెంకటయ్య విష్ణు అశోక్ లక్ష్మీనారాయణ రాంబాబు శిరీష జ్యోతి సాయి లీల వంశీ రూప నరేష్ స్వామి శ్రీను నరసింహ శాంతయ్య నరేందర్ లక్ష్మి రాజేష్ శ్రీకాంత్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేసిన డీఎం మల్లేశయ్య



నర్సంపేట, నేటిధాత్రి:
వేసవి కాలంలో ఉద్యోగులకు వడదెబ్బ తగలకుండా ఉపశమనం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో డిపో మేనేజర్ మల్లేశయ్య ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు.
గురువారం డిపో ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ట్రాఫిక్ పర్యవేక్షకులు ఏ.పీ.పీ. కుమార్, డిపో భద్రతా విభాగం ప్రధాన కానిస్టేబుల్ వీర రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు డిపో యాజమాన్యం తీసుకున్న ఈ చర్యను సిబ్బంది అభినందించారు.



# పెద్ద కుంటపల్లిలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

## 11వ వార్డు కౌన్సిలర్ మోతే రాజు మాజీ కౌన్సిలర్ రజిత జుమ్మూలాల్



భూపాలపల్లి నేటిధాత్రి:
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డ్ పెద్దకుంటపల్లిలో నూతనంగా హనుమాన్ విగ్రహ ప్రాణం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వార్డులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కౌన్సిలర్ మోతే రాజు మాజీ కౌన్సిలర్ రజిత జుమ్మూలాల్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో సాగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు మొదటి రోజు కుంకుమ పూజలు చేసి అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టాపన చేయడం జరిగింది మహిళలు, యువత, వృద్ధులు పాల్గొని జై వీరాంజనేయ అనే నినాదాలు మార్మోగాయి ఈ సందర్భంగా విగ్రహ దాతలు బానోత్ మోహన శ్రీ, మోతిలాల్‌లకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# శ్రమశక్తికి నివాళి.. మే డే వేడుకలు ఘనం

**– కార్మికుల శ్రమతోనే దేశాభివృద్ధి: సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్**



శేరిలింగంపల్లి,నేటిధాత్రి :
సమాజ నిర్మాణంలో ప్రతి ఇటుకను పేర్చి, దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని అంజయ్య నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్ అన్నారు. శుక్రవారం అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో 'స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం' ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్మిక సంఘం నేతలతో కలిసి మే డే జెండాను ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ.. మనం అనుభవిస్తున్న ప్రతి సౌకర్యం వెనుక ఒక కార్మికుడి కష్టం దాగి ఉందన్నారు. కష్టపడి పనిచేసే గుణం ఉన్నప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని, కార్మికులందరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తుచేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి ఐక్యతకు ఇలాంటి వేడుకలు వేదికగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షుడు సుధాకర్, సురేష్ సాగర్, వేలాద్రి రామకృష్ణ, జి. తిరుపతయ్య, ఎస్. రాజు, ఎస్. బాలస్వామి, చిన్న సాగర్, మహేందర్ సాగర్, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి, అంతరాలు లేని సమాజం కోసం పోరాడాలి

## –ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట/వరంగల్,నేటిధాత్రి:
శ్రమదోపిడి రహిత సమాజం కోసం, ప్రపంచ శాంతి కోసం పెట్టుబడిదారీ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా పోరాటాలను ఉధృతం చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శ్రామికుల హక్కులను హరిస్తూ పాలక పార్టీలు మేడే జరపడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేని పురస్కరించుకొని గురువారం నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీ, జ్యోతి బస్ నగర్ లలో అలాగే ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్‌లో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ జెండాను ఆవిష్కరించారు. నగర కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ దోపిడీని విస్తృతం చేస్తున్నారన్నారు. అన్నదాతలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసేలా ఉత్పత్తి ఖర్చులు పెంచి, గిట్టుబాటు ధర లేకుండా మార్కెట్ దోపిడీని పెంచి పోషిస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కూలీలకు ఉపాధి లేకుండా చేశారని, యుద్ధాల పేరుతో అశాంతిని సృష్టించి గ్యాస్, డీజిల్, పెట్రోల్‌లపై కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తితో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతుల పంటలకు మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలకై పోరాడుతూ పాత కార్మిక చట్టాలను, ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాలపై పోరాటాలతో ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య, గోనె కుమారస్వామి, జిల్లా




సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు, ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, ప్రాంత కార్యదర్శులు గణిపాక ఓదేలు, మహమ్మద్ మహబూబ్ బాషా, పరిమళ గోవర్ధన్ రాజు, జిల్లా నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, సింగారపు దాసు, రాయినేని ఐలయ్య, సమ్మయ్య, కొమురయ్య, పూలమ్మ, ఆశా బేగం, యాకయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబులి**




నర్సంపేట, నేటిధాత్రి:
మే డే స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రమేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నర్సంపేట పట్టణంలోని 16 సెంటర్లలో, సీపీఎం , సీఐటీయూ, జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. వరంగల్ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది, అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని అన్నారు. కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ఆర్టీసీ కార్మికుల హక్కులను ఉపాధి హామీ కూలీలను పనులు దొరకకుండా నిధుల కోతల విధిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టంలో ఉన్నటువంటి కూలీల హక్కులను హరించి వేస్తూ పాలన కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ కోరబోయిన కుమారస్వామి పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ,కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, ఇప్ప సతీష్, బుర్రి ఆంజనేయులు ఎండి ఫరీదా,వజ్జంతి విజయ,కలకోటి అనిల్,ఉదయగిరి నాగమణి, దాసరి నరేశ్ , జగన్నాథం కార్తీక్, కార్మికులు అలువాల రాజు, యాకుబ్,రాజేందర్ కార్మికులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న బాసని అన్విత

శాయంపేట నేటిధాత్రి:
శాయంపేట మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థి బాసని అన్వితకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభు త్వ రంగంలో విద్యార్థుల మీద శ్రద్ధ వహించి ఉన్నత శిఖరా లకు ముందుకు సాగడం కోసం ఉపాధ్యాయుడు కృషి చేయాలి. ఉన్నత స్థాయిలో కూడా మొదటి ర్యాంకు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయులురాలు శ్రీలత, శేఖర్



బాబు, రంజిత్ కుమార్, రేణుక, బాసని మల్లికార్జున్ రాణి, గాడిపెల్లి రామకృష్ణ, శివకుమారి పాల్గొ న్నారు.



# ఆధునిక చాణిక్యుడు

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# అమిత్ షా

- ఎదురుదెబ్బలు తిని రాటుతేలిన నేత
- ఎన్నికల మేనేజ్‌మెంట్ స్కిల్‌లో తిరుగులేని ధీశాలి
- కలిసొచ్చిన గుజరాత్‌లో మోదీతో కలిసి అమలు చేసిన వ్యూహానుభవం
- కేంద్రంలో పార్టీని అధికారంలోకి తేవడానికి అనుక్షణం తపించిన నిబద్ధ నేత
- ప్రధాని నరేంద్ర మోదీకి అత్యంత విశ్వాసపాత్రుడు
- కక్ష కట్టి గుజరాత్‌నుంచి బహిష్కరించినా, తిరుగులేని నేతగా ఎదిగిన వైనం
- గుజరాత్‌లో లేనప్పుడు ఉత్తరప్రదేశ్‌పై అవగాహన పెంచుకున్న షా











- ఫలితంగా యుపీలో బీజేపీ విజయభేరి
- 370 అధికరణాన్ని తొలగించడంలో అమేయ పాత్ర పోషణ
- కాంగ్రెస్ వల్ల పేరుకున్న మకిలిని తొలగించే పనిలో క్రియాశీలకం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
గుజరాత్‌లోని గాంధీనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఆయన లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిసున్న అమిత్ అలీచంద్ర షా 2019 నుంచి దేశానికి 32వ హెూం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా రు. అంతేకాకుండా 2021 జులై నుంచి తొలి సహకారశాఖ మంత్రిగా కూడా పనిచేస్తున్నారు. 2014 నుంచి 2020 వరకు భారతీయ జన తాపార్టీ పదవ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతేకాదు 2014 నుంచి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కు ఛైర్మన్‌గా కొనసాగారు. 2017-2019 మధ్యకాలంలో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన బీజేపీకి ప్రధాన వ్యూహకర్త మాత్రమే కాదు, ప్రధాని నరేంద్రమోదీకి అత్యంత సన్నిహితులు. 1997-2012 వరకు గుజరాత్‌లోని సర్ఖేజ్ నియోజకవర్గం నుంచి, 2012-17 మధ్యకాలంలో నారన్‌పుర స్థానంనుంచి గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2002 నుంచి 2012 వరకు అప్పటి ముఖ్యమంత్రి నరేంద్రమోదీ మంత్రివర్గంలో హెూం, న్యాయశాఖ, జైల్లు, సరిహద్దు భద్రత, పౌరరక్షణ, ఎక్సైజ్, హెూంగార్డ్స్, రవాణా, మద్యనిషేధ అమలు, గ్రామపరిరక్షక దళం, పోలీసు గృహనిర్మాణం, శాసన మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రిగా బాధ్యతలు నిర్వ ర్తించారు. విద్యార్థిదశలో ఏబీవీపీ సభ్యుడిగా కొనసాగారు. 18వ ఏటనే ఏబీవీపీలో ఒక స్థాయికిచేరుకున్న ఆయన 1987లో బీజేపీలో చేరారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి బీజేపీ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 80 స్థానాల్లో 73 సీట్లను బీజేపీ గెలుచుకొని అప్రతిహత విజయాన్ని నమోదుచేసి, అమిత్ షా చాణక్యానికి గుర్తుగా నిలిచింది. దీంతో ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన తన తొలి రెండేళ్ల పదవీకాలంలో మహారాష్ట్ర, హర్యానా, జమ్మూకశ్మీర్, జార్ఖండ్, అ స్సాం ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించినా, 2015లో జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ, బిహార్ లో మాత్రం పార్టీ అధికారంలోకి రాలేకపోయింది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్, ఉత్త రాఖండ్, గుజరాత్, మణిపూర్ రాష్ట్రాలో పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. అదే ఏడాది జరిగిన పంజాబ్ ఎన్నికల్లో అకాలీదళ్-బీజేపీ అలయన్స్ అధికారాన్ని కోల్పోయింది. 2018 అ సెంబ్లీ ఎన్నికల్లో పార్టీ చత్తీస్‌గడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటమిపాలై విపక్ష స్థానానికి పరిమితమైంది.

1964, అక్టోబర్ 22న ముంబయిలో గుజరాతీ హిందూ బనియా కుటుంబంలో అమిత్ షా జ న్మించారు. ఆయన ముత్తాత మానస నగర శ్రేష్టిగా వుండేవారు. గాంధీనగర్ జిల్లాలో ప్రస్తుతం ఇదొక మున్సిపాలిటీ. అప్పట్లో మనస సంస్థానంగా వుండేది. ఈ సంస్థానంలో మానస ఒక ప్ర ముఖ పట్టణం. దీన్ని రాజ్‌పుత్‌లు పాలించారు. అమిత్ షా తండ్రి మానస పట్టణానికి చెందిన ఒక వ్యాపారి. ఆయనకు పీవీసీ పైప్‌ల వ్యాపారం వుండేది. మానసనే మేహసాన అని కూడా వ్యవహరించేవారు. ఇక్కడే అమిత్ షా పాఠశాల విద్యను పూర్తిచేసి తర్వాత అహమ్మదాబాద్‌లో ఆ యన సీయూ షా సైన్స్ కాలేజీలో బయో కెమిస్ట్రీలో బ్యాచ్‌లర్ డిగ్రీ పూర్తిచేసి, తండ్రి వ్యాపారంలో సహాయంగా వుండేవారు. తర్వాత ఆయన స్టాక్ బ్రోకర్‌గా, కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో పనిచేశారు. అమిత్ షా భార్యపేరు సోనాల్ షా. ఈ దంపతులకు జయ్ షా కుమారుడు. అమిత్ షాకు ఆరుగురు అక్కచెలెళ్లుండగా వీరిలో ఇద్దరు చికాగోలో నివిసిస్తున్నారు. 2010, జూన్ 8న అమిత్ షా తల్లి అనారోగ్యంతో కన్నుమూసారు.

చిన్నతనం నుంచే ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గనేవారు. పిన్నవయ స్సులోనే ఇరుగుపొరుగు ప్రాంతాల్లో శాఖ కార్యక్రమాలకు చురుగ్గా హాజరయ్యేవారు. అహమ్మదాబాద్‌లో డిగ్రీ చదువుకునే రోజుల నాటికి ఆయన 1982లో ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవక్‌గా మా రారు. అప్పట్లో ప్రస్తుత ప్రధాని మోదీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా నగరంలో యూత్ కార్యకలాపాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తుండేవారు. అప్పటినుంచి నరేంద్రమోదీ ఈయనకు బాగా పరిచయమయ్యారు. తర్వాత మోదీ సూచన మేరకు 1983లో ఆయన అఖిలభాతర విద్యార్థి పరిషత్ (ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ విభాగం)లో చేరారు. చివరకు 1987లో భారతీయ జనతాపార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. విచిత్రమేంటంటే ఈయన చేరిన ఏడాదికి నరేంద్రమోదీ బీజేపీలో సభ్య త్వం తీసుకోవడం విశేషం. తర్వాత బీజేపీ యువజన విభాగం భారతీయ జనతా యువమోర్చా లో కార్యకర్తగా చేరారు. బీజేవైఎం అధికార క్రమంలో ఆయన తాలూకా స్థాయి నుంచి రాష్ట్రస్థా యిలో జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారు. 1991లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వరిష్ట నేత లాల్‌కృష్ణ అద్వానీ పోటీచేసినప్పుడు, అమిత్‌షాలోని పోల్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం బయటపడింది.

1995లో మొట్టమొదటిసారి గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటై కేశూభాయ్ పటేల్ ముఖ్య మంత్రి అయ్యారు. అప్పట్లో కాంగ్రెస్‌కు గుజరాత్ గ్రామీణ ప్రాంతాలు పెట్టని కోటగా వుండేవి. దీన్ని దెబ్బకొట్టడానికి నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఒక ప్రణాళిక రూపొందించి, ప్రతి గ్రామంలో రెండోస్థాయి పలుకుబడి నాయకుడిని బీజేపీలో చేరేలా ప్రోత్సహించారు. ఆవిధంగా 8వేల అ త్యంత పలుకుబడి కలిగిన గ్రామీణ నాయకత్వ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయగలిగారు. ఇదే వ్యూ హాన్ని అనుసరించి రాష్ట్ర సహకారసంఘాల్లో కూడా బలమైన నాయకత్వాన్ని నిర్మించారు. 1999లో అమిత్‌షా దేశంలోనే అతిపెద్ద అహమ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. అప్పటికి రూ.36కోట్ల నష్టంతో నడుస్తున్న బ్యాంక్‌ను కేవలం ఏడాది కాలంలోనే రూ. 27 కోట్ల లాభాన్ని ఆర్జించే స్థాయికి తీసుకెళ్లారు. 2014 నాటికి బ్యాంక్ ఏకంగా సుమారు రూ.250 కోట్ల లాభాల్లో వుంది. 2009లో అమిత్ షా గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ వైస్-ప్రెసిడెంట్ అయ్యారు. దీనికి మోదీ ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు. 2014లో మోదీ ప్రధాని అయ్యాక, షా ఈ సంస్థకు ప్రెసిడెంట్ అయ్యారు.

1990 ప్రాంతంలో పార్టీ రాష్ట్రశాఖకు మోదీ జనరల్ సెక్రటరీగా వున్నకాలంలో, అమిత్ షాపై అత్యధిక ప్రభావాన్ని కలిగించారు. మోదీ ముఖ్యమంత్రి కేశూభాయ్ పటేల్‌ను ఒప్పించి గుజరాత్ స్టేట్ ఫై నాన్సియల్ కార్పొరేషన్‌కు షాను ఛైర్మన్‌గా ఎంపిక చేయించారు. తర్వాత శంకర్‌సింగ్ వాఘేలా వంటి పార్టీ నాయకులు, మోదీకి ప్రభుత్వంలో ఎక్కువగా వేలుపెడుతున్నారంటూ అధినాయకత్వానికి ఫిర్యాదు చేయడంతో, ఆయన్ను ఢిల్లీకి పిలిపించారు. 1995-2001 మధ్యకాలంలో మోదీ ఢిల్లీలో పనిచేసినప్పుడు, షా ఆయనకు గుజరాత్‌లో అత్యంత నమ్మకస్తుడిగా వ్యవహ రించారు. 1997లో మోదీ లాబీయిజం చేసి గుజరాత్ షేర్ఖెజ్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల్లో టిక్కెట్ ఇప్పించారు. ఈ ఎన్నికల్లో షా గెలిచి మొదటిసారి అంసెంబ్లీ గడప తొక్కారు. మళ్లీ 1998 ఎన్నికల్లో ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

అసమర్థ నాయకత్వమన్న అపప్రథ రావడంతో 2001లో పార్టీ అధిష్టానం గుజరాత్ ముఖ్యమం త్రి పదవినుంచి కేశూభాయ్ పటేల్‌ను తప్పించి నరేంద్రమోదీని ముఖ్యమంత్రిగా పంపింది. త ర్వాతి కాలంలో మోదీ, షా ద్వయం తమ ప్రత్యర్థులను క్రమంగా అడ్డు తొలగించుకుంటూ వ చ్చారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ పనిచేసిన 12ఏళ్ల కాలంలో అమిత్ షా గుజరాత్‌లో అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు. మోదీ ప్రభుత్వంలో అనేక మంత్రిపదవులను పొందిన అతి పిన్నవయస్కుడిగా షా గుర్తింపు పొందారు. ఒకదశలో ఆయన 12 పోర్ట్‌ఫోలియోలను నిర్వహించడం విశేషం. గుజరాత్ ఫ్రీడమ్ ఆఫ్ రిలిజియస్ బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టేలా షా కృషిచేశారు. ఈ బిల్లు అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మతమార్పిడులకు అడ్డుకట్టపడింది. 2010 జులైలో సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో అరెస్టయ్యారు. అప్పటికి ఆయన ము ఖ్యమంత్రి పదవికి గట్టిపోటీదారు స్థాయికి ఎదిగారు. ఈ అరెస్ట్ ఆయన రాజకీయ జీవితాన్ని దెబ్బతీసిందనే చెప్పాలి. అరెస్టయిన మూడు నెలల తర్వాత 2010 అక్టోబర్ 29న హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఆ మరునాడు జస్టిస్ అఫ్తాబ్ అలామ్ ఒక పిటిషన్ స్వీకరించి, అమిత్ షాను గుజరాత్‌నుంచి బహిష్కరించారు. దీంతో 2010-12 మధ్యకాలంలో అమిత్ షా బలవంతంగా గుజరాత్ బయట వుండాల్సి వచ్చింది. ఈ రెండేళ్ల కాలంలో ఆయన తన భార్యతో కలిసి ఢిల్లీలోని గుజరాత్ భవన్‌లోని ఒక గదిలో గడిపారు. ఎట్టకేలకు 2012 సెప్టెంబర్‌లో సు ప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన తిరిగి గుజరాత్ వచ్చారు. అదే ఏడాది నరాన్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. అప్పటికి డీలిమిటేషన్ కారణం గా సర్ఖెజ్ నియోజకవర్గాన్ని తొలగించారు. 2014లో సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో ఆయన పాత్ర వున్నట్టు ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ సీబీఐ కోర్టు తీర్పు చెప్పడంతో కేసునుంచి విము క్తమయ్యారు.

మోదీ ప్రధాని అయ్యాక జాతీయ రాజకీయాల్లో అమిత్ షా ఎంతో పేరుప్రఖ్యాతులు సంపాదిం చుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఆయన పోల్‌మేనేజ్‌మెంట్ "అపర చాణిక్యుడి"గా పేరుతెచ్చిపెట్టింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా 100మిలియన్ సభ్యత్వాల మార్క్‌ను బీజేపీ దా టింది. 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ విజయానికి ఆయన వ్యూహచతురత ఎంతగానో పనిచేసింది. మొత్తం 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం నిర్వహించినవి 312! ఆయ మొత్తం 18 రోడ్‌షోలు, 161 బహిరంగసభలు, 1500 బీజేపీ సమావేశాలు నిర్వహించారు. ఆయన హెూం మంత్రిగా జమ్ము-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్న 370 అధికరణం తొలగింపు, నేషనల్ రిజిస్టర్ ఆఫ సిటిజన్స్, సిటిజన్ షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్-2019, క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) బిల్లు-2022, బిల్లులు ప్రవేశ పెట్టి పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందేలా చేయగలిగారు. ఒకరకంగా అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అపర చాణిక్యుడే అమిత్ షా!

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి










# దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన ప్రధాని నరేంద్రమోడీ

నేటిధాత్రి Exclusive



## చిన్నప్పటినుంచే ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం

- టీ స్టాల్‌లో తండ్రికి సహాయం
- బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగిన నేత
- దేశంలో అత్యధిక కాలం పదవిలో కొనసాగిన రెండవ నేతగా రికార్డు
- 370 అధికరణం రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు
- అయోధ్య రామమందిర నిర్మాణ కల సాకారం
- త్రిపుల్ తలాక్ బిల్లుతో ముస్లిం మహిళలకు రక్షణ
- జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటింపజేసిన ఘనత
- ఫలితాలు చూపుతూ కొనసాగుతున్న సమర్థ పాలన
- అగ్రరాజ్యాలను అనువుగా మార్చుకున్న ఘనత




**హైదరాబాద్, నేటిధాత్రి:**
నరేంద్ర దామోదర్ దాస్ మోదీ ప్రస్తుతం మనదేశానికి 14వ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014 నుంచి ప్రధానిగా కొనసాగుతున్న ఆయన గతంలో 2001 నుంచి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన వారణాసి పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన రాష్ట్రీయ స్వయం స్వయంసేవక్‌గా తన కెరీర్‌ను ప్రారంభిం చిన ఆయన, దేశానికి అత్యధికకాలం పనిచేసిన కాంగ్రెస్సేతర ప్రధానిగా రికార్డు సృష్టించారు. మోదీ ఉమ్మడి ముంబయి రాష్ట్రంలోని వడ్నానగర్ (ప్రస్తుతం గుజరాత్)లో 1950లో జన్మించారు. తండ్రిపేరు దామోదర్ దాస్ ముల్చంద్ మోదీ, తల్లి హీరాబెన్ మోదీ. వీరి ఆరుగురి సంతానం లో మోదీ మూడవ వారు. వడ్నాగర్ రైల్వేస్టేషన్‌లో మోదీ తండ్రి టీ స్టాల్ నడిపేవారు. చిన్న వయ స్సులోనే తండ్రికి టీ అమ్మకాల్లో సహాయంగా పనిచేశారు. ఇది ఆయన కష్టపడే మనస్తత్వా న్ని సూచిస్తుంది. 1967లో నరేంద్ర మోదీ వడ్నాగర్‌లో ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తిచేశా రు. చదువుకునే రోజుల్లో నాటకాలపై ఆసక్తి ప్రదర్శించే వారు. వక్తృత్వ పోటీల్లో చురుగ్గా పాల్గనేవారు. 1978లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టా పొందారు. 1983లో గుజరాత్ విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తనకు ఎనిమిదేళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. లక్ష్మణరావు ఇనామ్‌దార్ ఆయన్ను బాల స్వ యం సేవక్‌గా చేర్చుకున్నారు. తర్వాత ఆయనే రాజకీయ గురువు అయ్యారు. 1971లో గుజరాత్‌లో ఆయన ఆర్ఎస్ఎస్ లో పూర్తికాల కార్యకర్తగా చేరారు. యుక్తవయస్సులో ఎన్‌సీసీలో పనిచేశారు. 1985లో ఆర్ఎస్ఎస్ ఆయన్ను బీజేపీకి కేటాయించింది. ఆయన పార్టీలో అంచెలంచె లుగా ఎదిగి 1998 నాటికి ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1990లో అద్వానీ రథయాత్ర, 1991-92లో మురళీమనోహర్ జోషి 'ఏక్తా యాత్ర'ల నిర్వహణలో సహాయపడ్డారు. 1995లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపులో కీలకపాత్ర పోషించారు. అదే ఏడాది ఆయన ఢిల్లీకి బదిలీ అయ్యారు. అక్కడ హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలో పార్టీకి బాధ్యత వహించారు. 1998లో గుజరాత్‌లో బీజేపీ సంపూర్ణ మెజారిటీ సాధించి అధికారంలోకి రావడంలో కీలక పా త్ర పోషించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అదే ఏడాది బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందారు. 2001లో భుజ్‌లో భూకంపం సంభవించినప్పుడు ముఖ్యమంత్రి కేశూభాయ్ పటేల్ పనితీరు విమర్శలకు గురికావడం, దీనికి తోడు ఆయన ఆరోగ్యం క్షీణించడంతో నరేంద్ర మోదీని ముఖ్యమంత్రిగా నియమించారు. 2002 ఫిబ్రవరి 27న గోధ్రా సమీపంలో కరసేవకులున్న రైలు బోగీలను కొందరు మతోన్మాదులు



దగ్ధం చేయడంతో 60కి పైగా సజీవదహన మయ్యారు. దీంతో గోద్రాలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లకు మోదీని బాధ్యుడిని చేసి ఏదోవిధంగా జైలుకు పంపాలని నాటి యూపీఏ ప్రభుత్వం చేసిన యత్నాలేవీ ఫలించలేదు. చివరకు సుప్రీంకోర్టు కూడా ఆయన నిర్దోషిగా స్పష్టం చేయడంతో కడిగిన ముత్యంలా బయటపడ్డారు. ఆయన గుజరాత్‌కు నాలుగు టర్మ్‌లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. గుజరాత్‌లో ఆయన చేపట్టినఅభివృద్ధి పనులు అందరి ప్రశంసలు అందుకున్నాయి. ఇవ్వాళ దేశవ్యాప్తంగా అభివృద్ధి అంటే గుజరాత్ నమూనా అనేది ఒక బ్రాండ్‌గా మారిపోయింది. 2014, 2019, 2024 సంవత్సల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని విజయపథంలో నడిపించారు. "సబ్ కా సాథ్, సబ్‌కా వికాస్" నినాదంతో అభివృద్ధి జాతీయ భద్రత, సామాజిక, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన తొలి ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం. మోదీ జీవితంపై స్వామి వివేకాంద ప్రభావం బలీయంగా వుండటం గమనార్హం.



1984 తర్వాత 2014లో మొట్టమొదటిసారి ఒక పార్టీకి పూర్తి మెజారిటీ లభించింది. ఈ మ ధ్యకాలంలో సంకీర్ణ ప్రభుత్వాలు పాలించాయి. అందువల్ల 1984-2014 మధ్యకాలాన్ని మనదేశ చరిత్రలో "సంకీర్ణ ప్రభుత్వాల శకం"గా పరిగణిస్తారు. మోదీ ప్రభుత్వం విదేశీ ప్రత్యక్ష పె ట్టుబడులను బాగా పెంచింది. యూపీఐ చెల్లింపులు, డిజిటల్ ఇండియా ద్వారా గ్రామీణ ప్రాం తాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆయుష్మాన్ భారత్, పీఎం కి సాన్, ఉజ్వల యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, కొత్త హైవేలు, విమానాశ్రయాల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఐక్యరాజ్య సమితి ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా సంవత్సరంగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఎర్రబుగ్గ కార్ల చిహ్నాలను తొలగించి, "వీవీఐపీ సంస్కృతిని88 రద్దు చేశారు. లబ్దిదారులకు నేరుగా బ్యాం కు ఖాతాల్లో జమయ్యేలా చేసి మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి, పారదర్శకత పెంచారు. హిం దూ సాంస్కృతిక వాదాన్ని రాజకీయాల్లో ప్రధాన స్రవంతిలోకి తెచ్చారు. 370 ఆర్టికిల్ రద్దు ద్వారా జమ్ముకశ్మీర్ స్వతంత్రప్రతిపత్తి రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో వున్న తటస్థ విధానం నుంచి భారత దేశాన్ని అంతర్జాతీయ యవనికపై ఒక కీలక స్థానంలో నిలిపేలా ఆయన విధానం కొనసాగింది. దశాబ్దాలుగా నలుగుతున్న రామజన్మభూమి వివాదం సు ప్రీంకోర్టు తీర్పుతో ముగిసిన తర్వాత మోదీ ప్రభుత్వం "శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర" ట్రస్టును నియమించింది. 2024, జనవరి 22న మోదీ చేతుల మీదుగా రామాలయ ప్రాణప్రతిష్ట జరిగింది. ఇది భారత సాంస్కృతిక చరిత్రలో ఒక మైలురాయి. ముస్లిం మహిళలకు రక్షణ కల్పిస్తూ "త్రిపుల్ తలాక్" చట్టాన్ని 2019లో అమల్లోకి తెచ్చారు. పరోక్ష పన్నులను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఒకే పన్ను జీఎస్టీని అమల్లోకి తెచ్చారు. నల్లధనం, దొంగనోట్ల నిర్మూలనకోసం రూ. 500, రూ. 1000 నోట్లను ఏకంగా రద్దుచేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది దేశాన్ని డిజిటల్ చెల్లింపుల వైపు మరల్చడానికి దోహదం చేసింది. సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదంపై భారత్ తన విధానాన్ని మార్చుకున్నదన్న సంగతిని స్పష్టంగా తెలియజెప్పారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లలో మతపరమైన వేధింపులకు గురై భారత్‌కు వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, క్రిస్టియన్, జైన్, పార్సీ మతస్థులకు పౌరసత్వం కలిగించే సీఏఏ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక బిల్లును 2023లో అమల్లోకి తెచ్చారు. దీన్నే నారీశక్తివందన్ అధినియంగా వ్యవహరిస్తున్నారు.

నరేంద్రమోదీ రచయిత కూడా. పిల్లల కోసం "ఎగ్జామ్ వారియర్స్" అనే పుస్తకాన్ని రాశారు. సోషల్ మీడియాలో ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ఫాలోవర్లు ఉన్న నాయకుల్లో ఆయన ఒకరు.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నరేంద్ర మోదీకి ఇప్పటి వరకు వివిధ దేశాలనుంచి 29 కంటే ఎక్కువ పురస్కారాలు లభించాయి. చరిత్రలో అత్యధిక పురస్కారాలు సంపాదించిన భారతీయ నాయకుడిగా ఆయన రికార్డు సృ ష్టించారు. వీటితో పాటు ఐక్యరాజ్య సమితి నుంచి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' (2018) అవార్డును కూడా అందుకున్నారు. ఈ అంతర్జాతీయ అవార్డులు కేవలం వ్యక్తిగతమైనవి కావు. ఇవి మనదేశానికి, ఆయా దేశాలకు మధ్య వున్న బలమైన సంబంధాలకు ప్రతీకలు. ప్రపంచ వేదికపై భారత్ ఒక శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్నదని ఈ అవార్డులు నిరూపిస్తున్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ, పాలస్తీనా వంటి ముస్లిం దేశాలు తమ దేశ అత్యున్నత పురస్కారాలను ప్రదా నం చేయడం ద్వారా మనదేశంతో వున్న మైత్రిని చాటాయి. రష్యా, ఫ్రాన్స్, అమెరికా వంటి దే శాలు ఆయన నాయకత్వాన్ని గుర్తించడం ప్రపంచ శాంతిలో భారత్ పాత్రను ప్రతిబింబిస్తుంది. ఆయనకు పలు విదేశీ విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్, టైమ్ మ్యాగజైన్లు పలుమార్లు ఆయన్ను ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుల్లో ఒకరిగా గుర్తించాయి. 2014లో ప్రధానిగా పదవీ స్వీకారం చేసిన తర్వాత ఇప్పటివరకు ఆయన 99 విదేశీ పర్యటనలు జరిపి 79 దేశాలను సందర్శించారు. ఆయన విదేశీ పర్యటనలు కేవలం దౌత్య సంబంధాలకే కాకుండా రక్షణ, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో భారత్ యొక్క గ్లోబల్ ఇమేజ్‌ను పెంచడానికి దోహదం చేస్తున్నాయి.

మార్చి 30 నాటికి ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా అత్యధిక కాలం నాయకత్వం వహించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించారు. ఆయన అప్పటివరకు 8932 రోజులు పదవిలో కొనసాగారు. అంతకు ముందు సిక్కిం ముఖ్యమంత్రిగా (1994-2019) పవన్ కుమార్‌చామ్లింగ్ 8930 రోజులు, నవీన్ పట్నాయక్ (2000-2024) ఒడిశా ముఖ్యమంత్రిగా 8848 రోజులు, జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా (1977-2000) 8234 రోజులు పద వుల్లో కొనసాగారు. ప్రధానమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన జాబితాలో మోదీ రెండో స్థానంలో వున్నారు. జవహల్‌లాల్ నెహ్రూ 16 సంవత్సరాల 286రోజులు (6130) రోజులు ప్రధాని గానిగా పనిచేశారు. ఆయనే ఇప్పటివరకు మనదేశానికి ప్రధానిగా ఎక్కువ కాలం కొనసాగారు. 2025 జులై 25న ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డును అధిగమించి మోదీ రెండో స్థానానికి ఎదిగారు. ఇందిరాగాంధీ ఒకే విడతలో 11ఏళ్ల 59 రోజులు ప్రధాని పదవిలో వున్నారు. వరుసగా మూడుసార్లు ఎన్నికై అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి కాంగ్రెస్సేతర నాయకుడిగా రికార్డు సృష్టించారు. 2001నుంచి నేటి వరకు ఒక్కరోజు కూడా విరామం లేకుండా ప్రభుత్వాధినేత గా పనిచేస్తున్న ఏకైక నాయకుడు. రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో పార్టీని ఆరుసార్లు విజయవ థంలో నడిపించిన ఘనత ఆయనది.

మొత్తంమీద చెప్పాలంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను మలచాలన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ప్రణాళికలు రచించి అమలు చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వున్న భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందనుందన్న అంచనాలున్నాయి.





# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు



# ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....





మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY 2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉ ంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉ ంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉ ండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉ త్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉ ండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్‌ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉ ప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉ ంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉ పయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# సిరిసిల్లలో మే డే జెండా ఆవిష్కరణ



సిరిసిల్ల టౌన్, నేటిధాత్రి:
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని లేబర్ అడ్డ వద్ద ఘనంగా మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో (బీఆర్ఎస్) కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధనలో మేడే దినోత్సవం ఎంతో ప్రాముఖ్యత కలిగిం దని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరియు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు రావాలని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ... కార్మికుల హక్కులకు, కార్మిక శక్తికి ఎప్పుడూ ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఏ ఒక్క కార్మికుడికి అనారోగ్య పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరు మున్సిపాలిటీ తరపున గాని ఆరోగ్యంగా ఉండడానికి ఆరోగ్య సంక్షేమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, తదితర ప్రజా నాయకులు మరియు స్థానిక కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ట్రేడ్ యూనియన్ సభ్యులు, మేడే సందర్భంగా పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

## ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్



భూపాలపల్లి నేటిధాత్రి:
నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు. కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని. ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
ఆధిపత్యం కోసం కొనసాగుతున్న సామ్రాజ్యవాద యుద్ధాల వల్ల. అమాయక ప్రజలు. పసిపిల్లలు. ప్రాణాలను కోల్పోతున్నారని ఆర్థిక. సంక్షోభానికి. నెట్టి వేయబడుతున్నాయి. నిత్యవసర ధరలు. సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితికి నెట్టబడుతున్నాయి సామ్రాజ వాద యుద్ధాలను. చర్చల ద్వారా నివారించి. శాంతి వాతావర ణాన్ని నెలకొల్పాలని కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక . ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 140వ. మే -డే ను ప్రపంచ కార్మికులు. ప్రజలు. ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా జరుపుకోవాలని . ఏఐఎఫ్టియు. తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి ఎస్. రాష్ట్ర నాయకులు. రాజ్ కుమార్. పి డి ఎస్ యు. విజృంభన. మంచిర్యాల జిల్లా కన్వీనర్. మహేష్. జిల్లా. కన్వీనర్. ఎస్ జ్ఞానేశ్వర్. రాము. తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కళ్యాణం



వనపర్తి నేటిధాత్రి:
వనపర్తి జిల్లా కేంద్రంలో శంకర్ గంజిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారికి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించామని ఆలయ కమిటీ నిర్వాహకులు దాచ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు దాదాపు 90 మంది దంపతులు లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్నార ని ఆయన పేర్కొన్నారు సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజలు వైభవంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు అనంతరం భక్తులకు అభిషేకం తీర్థం తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు ప్రతి సంవత్సరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామి వారి కళ్యాణ ఉత్సవం భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించే పూజలు అదే తరహాలో వనపర్తి లో కూడా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు ఆలయ కమిటీ సభ్యులు దాచా శివ న్యాయవాది ధార వెంకటేష్ ఈ పూరి వెంకటేష్ లగిశెట్టి శ్రీకాంత్ నూకల విజయ్ నూకల నాగరాజ్ చిట్యాల నరసింహ సేవలు అందించారు ఈ మేరకు ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు

# హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు.



చిట్యాల, నేటిధాత్రి:
చిట్యాల మండల కేంద్రంలో వెంకట్రావుపల్లి (సి )లో కార్మికులు హమాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పుల్ల సమ్మయ్య మేడే దినోత్సవం జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా కార్మికుల దినోత్సవం వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మాజీ ఎంపిటిసి 2 దబ్బేట అనిల్ లు పాల్గొని మాట్లాడారు కార్మికులు హక్కుల కొరకు ప్రాణాలను త్యాగం చేసి సాధించారని తెలిపారు. భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆ రోజుల్లో 14 గంటలు ఉన్న పని గంటలను రోజుకు 8గంటలు చేయడానికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. కార్మికుడు తమ హక్కులు సాధించుటకు కొంతమంది అమరులైనారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క కార్మికుడు తమకు ఉన్న హక్కులను కాపాడుకొనుటకు కృషి చేయాలని అన్నారు . చెమటచుక్కలా విలువలను కాపాడుకుందాం కలసికట్టుగా మన హక్కులపై పోరాడుదామన్నారు. కార్మిక సోదరుల అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక సాంబయ్య హమాలి సంఘం నాయకులు పుల్ల రాజయ్య పుల్లాసదయ్య కనుక సారయ్య పుల్ల మల్లయ్య దబ్బేట భద్రయ్య పుల్ల శైలేందర్ పుల్ల సదయ్య( బంటి) సనిగంటి శ్రీనివాస్ ఆలూరి మొగిలి పుల్ల సారయ్య మాసు కుమార్ పుల్ల అశోక్ పుల్ల రవి మాసు రాములు పుల్ల కుమార్ పుల్ల దేవేందర్ పుల్ల పోశాలు పుల్ల సురేందర్ హమాలీలు పాల్గొన్నారు.

# సర్వేల్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత




యాదాద్రి నేటిధాత్రి:
తెలంగాణ పదవ తరగతి ఫలితాలలో దేశంలోనే మొదటి గురుకుల పాఠశాల అయినా యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేలు గురుకుల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత తో పాటు రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ మార్కులు సాధించినందున విద్యార్థులందరికీ, అహర్నిశలు వారికి తోడుగా ఉండి సహకరించిన తోటి ఉపాధ్యాయ బృందం మరియు మా సొసైటీ ప్రణాళిక కు సహకరించి ఇట్టి ఉత్తమ ఫలితాలు సాధించుటకు కారణమైన తల్లిదండ్రులందరికీ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.

# పెద్దకుంటపల్లి లో హనుమాన్ విగ్రహ ప్రతిష్టన

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, నేటిధాత్రి:
శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి లో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని పూజలు చేశారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. దేవాలయాలు సమాజానికి శాంతి కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి వాసికి మాదిగ దళిత రత్న అవార్డు



బెల్లంపల్లి, నేటిధాత్రి :
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్ర భారతిలో గురువారం మహనీయులు జ్యోతిరావుబాపులే, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో భాగంగా దళిత రత్న అవార్డుల ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ యొక్క మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ మాదిగ గారు మరియు, ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ మేతరి రోజా రాణి మాదిగ గారు మరియు గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాదిగ గారు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వ్యవస్థాపకులు రేగుంట సునీల్ అన్న మాదిగ గారి చేతుల మీదగా దళిత రత్న అవార్డు అందుకున్న మాదిగ హక్కుల దండోరా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపెల్లి సతీష్ మాదిగ, దళిత రత్న అవార్డు గ్రహీత కాంపెల్లి సతీష్ మాదిగ మాట్లాడుతు మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ దళిత బహుజనలకు అత్యున్న విద్య మరియు జాతి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయడమే నా లక్ష్యం అని చాటి చెప్పాడు. దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు అందరికి సామాజిక ఉద్యమ నమస్కారలు తెలియజేశాడు

# ఘనంగా మేడే వేడుకలు



బెల్లంపల్లి, నేటిధాత్రి:
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఈ రోజు తాండూరు మండలంలోని మాదారం గ్రామపంచాయతీ ఏఐటీయూసీ ఆఫీస్ లో~~ఖజ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బయ్యా మొగిలి ఆధ్వర్యంలో "మే డే" సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ , పట్టి పోషం, కొంకా అశోక్ మరియు సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మెకానికి సంఘం ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం



చిట్యాల, నేటిధాత్రి:
కార్మికుల దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది దమరశెట్టి వెంకన్న, మూసాపురి రమేష్, కడారి శ్రీను, గుర్రపు శ్రీధర్, కుమ్మరి నరేష్, మహమ్మద్ హైదర్ భాష, పెరుమండ్ల సాగర్, పాముకుంట్ల చందర్, గ్రోమోర్ కుమార్, ఉమ్మనవేనా నాగరాజ్, మహమ్మద్ అక్బర్ వీరందరూ పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవం



ఐనవోలు, నేటిధాత్రి:
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కక్కిరాలపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు వినూత్నంగా స్పందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచారు.
స్థానిక ఎల్లమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ పథకం కింద కరువు పనులు నిర్వహిస్తున్న కార్మికులను సంఘ సభ్యులు ప్రత్యక్షంగా కలుసుకుని, వారికి మద్దతు తెలిపారు.
సంఘ సభ్యులు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి కార్మికులకు మే డే ప్రాముఖ్యతను వివరించారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి హక్కుల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుచేశారు.

**శ్రమదానం:**
మాత్రమే కాకుండా, సభ్యులు స్వయంగా పనిలో పాల్గొని కార్మికులతో కలిసి శ్రమదానం చేశారు. ఎండ తీవ్రతను లెక్కచేయకుండా పనిచేస్తూ కార్మికులకు ఉత్సాహాన్ని నింపారు.

**సందేశం:**
కష్టపడే ప్రతి కార్మికుడికి గౌరవం ఇవ్వాలని, తమ హక్కులను తెలుసుకుని ఆత్మగౌరవంతో జీవించాలని సభ్యులు పిలుపునిచ్చారు.

**ప్రతినిధుల అభిప్రాయం**
"కార్మికుల కష్టంలో పాలుపంచుకోవడం మాకు గర్వకారణం. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తితోనే మేము ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము" అని సంఘ ప్రతినిధులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు సీజ్ చేసిన ఇసుక డంప్ మాయం.



అనంతగిరి, నేటిధాత్రి:
రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక డంఫ్ మాయం. మండల పరిధిలోని పాలవరం గ్రామంలో ఓ వ్యక్తి ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేశారని సమాచారంతో రెవెన్యూ అధికారులు సీజ్ చేసి గ్రామ కార్యదర్శికి అప్పగించారు. కాగా స్థానిక నాయకులు ఓ అధికారి సహాయంతో డంపు చేసిన వ్యక్తి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డంపు నుండి ఇసుక తరలించాలంటే మైనింగ్ అనుమతులతో డిడి చలానాతో తరలించాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండా అడిగేది ఎవరన్నట్లు ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు అమ్ముకున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అధికారుల సహకారం లేనిదే ఈ వ్యవహారం జరగదని, ఇన్ని రోజులు కళ్ళముందు డంపు కనిపించకపోయినా స్థానిక అధికారులు ఇసుక దప్పు ఏమైనట్లు అని విచారణ చేపట్టడం జరగలేదని కనీసం కన్నెత్తి కూడా చూడలేదని గ్రామస్తులు అంటున్నారు. సీజ్ చేసిన ఇసుక డంపును అక్రమంగా తరలించిన వ్యక్తిపై అదేవిధంగా బాధ్యతారహితంగా వ్యవహరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పరకాలలో వినూత్న న్యూరో, జనరల్ హాస్పిటల్ సేవలు




పరకాల, నేటిధాత్రి
పట్టణంలో వినూత్న న్యూరో, జనరల్ హాస్పిటల్ ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు డైరెక్టర్ సామల తిరుపతి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనరల్ మెడిసిన్ న్యూరాలజీ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డాక్టర్ డి. నాగరాజు ఆధ్వర్యంలో మెదడు సంబంధిత వ్యాధులు, స్ట్రోక్, తలనొప్పులు, నరాల సమస్యలు వంటి అనేక రోగాలకు చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా స్ట్రోక్ కేసుల్లో మొదటి 4 గంటల్లో థ్రాంబోలిసిస్ చికిత్స అందించే సదుపాయం కల్పించామని తెలిపారు. ఆసుపత్రిలో వెంటిలేటర్, ఐసీయూ, న్యూరాలజీ ల్యాబ్, ఫుల్ ఎక్విప్డ్ ల్యాబ్, ఫిజియోథెరపీ, ఫార్మసీ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. 24 గంటల అత్యవసర సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పరకాల పరిసర ప్రాంత ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రపంచ కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

## -సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.



భూపాలపల్లి నేటిధాత్రి :
టేకుమట్ల మండల కేంద్రంలో హమాలీ కార్మిక సంగం, భవన నిర్మాణ కార్మిక సంగం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏఐసీసీటీయు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్మిక లోకానికి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సందర్బంగా మాట్లాడుతు 1886 లో అమెరికా పట్టణంలోని చికాగో నగరంలో 16 గంటల పని చేపిస్తున్న కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా 8 గంటల పని దినాలు కావాలని శాంతి యుతంగా నిరసన చేస్తున్న కార్మికులపై బాంబులు వేస్తూ, తుపాకీ తూటలకు బలి అయిన కార్మికులు జైల్లో ఉరి శిక్షకు గురి అయిన కార్మికులకు జోహార్లు తెలియజేస్తున్నాం. కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడి హక్కులు సాదించుకోవాలని పిలుపు నిచ్చారు. 4 లేబర్ కోడ్స్ రద్దు కోసం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని సంగటిత, అసంగటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ ప్రమాద బీమా వర్తించాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల జెండాను బోండ్ల సతీష్ ఎగురావేసినారు. హమాలీ కార్మికుల జెండాను మచ్చ రాజయ్య ఎగురవేసినారు. సిపిఐ ఎంఎల్ జెండా ను అంబాల అశ్వథామ ఎగురవేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాట్ల శ్రీనివాస్, గునిగంటి రజని మహేందర్, నేరెళ్ల రామకృష్ణ, కార్మికసంగం ఏఐసీసీటీయు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియేలు, భవననిర్మాణ కార్మికుల సంగం నాయకులు రాం రాంచందర్, నిమ్మల స్వామి సుస్మిత స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# బొగ్గుగనుల పై ఘనంగా మేడే వేడుకలు



భూపాలపల్లి నేటిధాత్రి:
భూపాలపల్లి డివిజన్ లోని బొగ్గుగనుల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సింగరేణి కేటీకే 5 వ గని క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆవరణలో ఏఐటీయూసీ కేటీకే క్వాలిటీ ఫిట్ సెక్రెటరీ ధారపోశయ్య, కార్తీక్ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999